# Institute for Research on Andhra Pradesh (IRAP)

https://irap.org.in/

నిర్వహిస్తున్న వెబినారుకు ఆహ్వానం

**టెక్నాలజీ మరియు పబ్లిక్ సర్వీసెస్:**

**ఆంధ్రప్రదేశ్‌లో అట్టడుగు వర్గాలకు సంబంధించిన సమస్యలు మరియు సవాళ్లు**

## చక్రధర్ బుద్ధ

**పరిశోధకుడు, లిబరేషన్ టెక్నాలజీ**

చక్రధర్ గారు ప్రస్తుతం లిబరేషన్ టెక్నాలజీ సంస్థ లో పరిశోధకుడిగా పని చేస్తున్నారు. Lib Tech ఇండియా అనే సంస్థ సమాచార హక్కు ఉద్యమం మరియు సామాజిక తనిఖీల ఆలోచనతో ప్రేరణ పొందిన ఇంజనీర్లు, సామాజిక కార్యకర్తలు మరియు సామాజిక శాస్త్రవేత్తలందరు ఒక బృందంగ చేరి పారదర్శకతను మెరుగుపరచడానికి, జవాబుదారీతనం మరియు గ్రామీణ ప్రజా సేవల పంపిణీ వ్యవస్థలో ప్రజాస్వామ్య పద్ధతులను మెరుగు పరిచే దిశగా పని చేస్తున్నారు. గతంలో సామాజిక న్యాయం లాంటి సమస్యలపై పనిచేస్తున్న వివిధ ఉద్యమాలతో (ఉదా:గ్రీన్ పీస్ ఇండియా) పనిచేసారు. ప్రస్తుతం అతను NREGA సంఘర్ష్ మోర్చా, 'పని చేసే హక్కు (Right to work)' పై పనిచేస్తున్న ఉద్యమాల వేదికలకు, సంస్థలకు కో-కన్వీనర్ గ ఉన్నారు. అతను పీపుల్స్ రైట్ టు ఇన్ఫర్మేషన్ (NCPRI) అనే సంస్థలో వర్కింగ్ కమిటీ సభ్యుడుగా అలాగే AP మానవ వనరుల అభివృద్ధి సంస్థకు RTI పై రిసోర్స్ పర్సన్ గ ఉండి 3000 మందికి పైగా ప్రభుత్వ అధికారులకు RTI పై శిక్షణ ఇచ్చాడు. అదేవిధంగా ప్రజా ప్రయోజన సమస్యలపై 1000 కంటే ఎక్కువ RTI దరఖాస్తులను దాఖలు చేసారు.


సంక్షిప్తంగ:

భారతదేశంలో గత దశాబ్ద కాలం నుండి పబ్లిక్ సర్వీసెస్ డెలివరీలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం జరుగుతోంది. ఎంతవరకంటే సాంకేతిక పరిజ్ఞానం ఒక పర్యాయపదంగా మారింది. ఎన్‌రోల్‌మెంట్ నుండి మొదలుకొని ప్రతిచిన్న ప్రక్రియను డిజిటలైజ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. సాంకేతికత పరిజ్ఞాన్ని ఉపయోగించుకొని వివిధ రకాల సేవల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ సామర్థ్యాన్ని అనేక రెట్లు పెంచుకున్నాయి, అలాగే ఈ పరిజ్ఞానం ప్రజలకు మెరుగైన అనుభవం మరియు లీకేజీలను తగ్గిస్తుందని కూడా విస్తృతంగా విశ్వసించబడింది. ఒక్కమాటలో చెప్పాలంటే సర్వీస్ డెలివరీలో అన్ని సమస్యలకు సాంకేతికత నైపుణ్యం దివ్యౌషధంగా మారింది. కానీ అరకొర మౌలిక సదుపాయాలు, పారదర్శకత మరియు జవాబుదారీతనం లేకపోవడం, పౌరులు మరియు ఫ్రంట్‌లైన్ కార్మికులకు అందుబాటులో లేని డిజిటల్ ట్రయల్‌ల వల్ల లక్షలాది మంది అర్హులైన లబ్ధిదారులు లబ్ధిపొందలేక పోతున్నారు. ఈ నేపధ్యంలో చక్రధర్ గారు APలో ప్రజా పంపిణీ వ్యవస్థ, MGNREGA మరియు PM కిసాన్ సమ్మాన్ నిధిలను తీసుకొని ప్రత్యక్ష ప్రయోజన బదిలీల విషయంలో పౌరులకు మరియు రాష్ట్రానికి ఉన్న అవకాశాలు మరియు సవాళ్లను చర్చిస్తారు.


**Chair: Dr సి హెచ్ సతీష్ , సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ సోషల్ సైన్సెస్, కలకత్తా**

Date: 30 ఏప్రిల్ (శనివారం) 2022. Time: 5p.m-6:30 p.m.

Weblink:

https://us04web.zoom.us/j/75866941467?pwd=QfE5jKVMaWDxq_lYiAYOPcWclTXAz6.1

Meeting ID: 75866941467
Passcode: 1981d3